KANCHARLA
మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి
ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు
పల్నాడు | బాపట్ల | ప్రకాశం
శుక్రవారం 17 ఏప్రిల్ 2026 పేజీలు : 8

# పగ్గాలు వచ్చాయి...




## మారక తప్పదు..!!

- ప్రజా గ్రాఫ్ తగ్గితే మార్చక తప్పదు
- ఎమ్మెల్యేలకు తేల్చి చెప్పిన సిఎం చంద్రబాబు
- గతం కంటే భిన్నంగా సుతిమెత్తని హెచ్చరికలు
- ప్రజల మెప్పు, సర్వేలలో గ్రాఫ్ పెరిగితేనే టిక్కెట్
- పద్ధతి మార్చుకోండి..తర్వాత నన్ను అనకూడదు
- వ్యతిరేక వార్తలపై అధ్యయనం చేస్తాం
- 85 శాతం ప్రజలు మన వెంటే ఉన్నారు
- క్షేత్రస్థాయిలో పర్యటించని వారిపై చర్యలు





# మారుతోన్న టిడిపి స్ట్రాటజీ



**అమరావతి, పొలిటికల్ బ్యూరో**
**(మనసులో మాట)**

లోకేష్..తెలుగుదేశం పార్టీ భౌవిష్యత్తు నేత ఇప్పటి వరకు తండ్రి చంద్రబాబు ప్రొజెక్టు చేస్తూ వస్తున్న నేపథ్యంలో అనూహ్యంగా లోకేష్‌కు పార్టీ జతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించారు. కాగా తండ్రి చంద్రబాబులోని రాజకీ శైలి చినబాబు ఉందా అన్న కోణంలో చర్చ జరుగుతోన్న తరుణంలో లోకేష్‌లో తంగ్రిలోని భావాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రాజకీయంలో ఆచి తూచి అడుగులు వేసే చంద్రబాబు శైలి మాత్రం లోకేష్‌లో కనిపించడం లేదన్న భావన రాజకీయ విశ్లేషకులలో వ్యక్తమవుతోంది. ఇలాంటి తరుణంలో పగ్గాలు వచ్చాయిసీనియర్లు,జూనియర్లు అయినా ఒకటే. పెద్దలను గౌరవిస్తారు.. జూనియర్లకు భౌవిష్యత్తు చూపిస్తారు. గాడి తప్పితే వేచి చూసే ధోరణి కనిపించదు. పార్టీకి చేటు తెచ్చే కనికరం కూడా చూపించరన్న భావన ఉంది. 2014 నుంచి పార్టీపై దృష్టి సారించిన లోకేష్ అన్నీ అంశాలను ఈ దశాబ్ద కాలం చవిచూశారు. 2019య నుంచి 2024 వరకు పార్టీ అనేక సంక్షోభాలను ఎదుర్కొంది. కార్యకర్తలపై అక్రమ కేసులు, నాయకులను జైల్లో పెట్టడం లాంటి అనేక చర్యలు గత ప్రభుత్వం ఒడిగట్టిందన్న అభిప్రాయం ఉంది. దీనిని ఏ విధంగా అరిట్టాలన్న విషయంలో తర్జన భర్జన పడ్డారు.ఈ నేపథ్యంలో యువగళం పాదయాత్రతో క్షేత్ర స్థాయిలో ప్రజలు కలిశారు. జరుగుతోన్న పరిణామాలను వివరించడమేకాకుండా పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని కలిగించారు. అప్పుడే రెడ్‌బుక్ అనే కొత్త సాంప్రదాయానికి తెరతీశారు. తెలుగుదేశం శ్రేణులను ఇబ్బందులకు గురి చేసే ఏ ఒక్కరిని వదిపెట్టనని చెపుతూనే అధికారం రాగానే అదే విధంగా అమలు పరుస్తు వచ్చారు. రెడ్ బుక్ చర్యలతో వైసిపి ఖంగు తిన్నదని చెప్పవచ్చు. ఈ విషయంలో జగన్ ప్రతికాంరంగా డిజిటల్ బుక్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారంటే రెడ్‌బుక్ వ్యవహారం ఏ విధంగా నడుస్తుందో అర్ధం చేసుకోవచ్చు.

**నిర్మోహమాటంగా వ్యవహరించడం లోకేష్ ప్రత్యేకత:**

పార్టీని బలోపేత చేయడం, గాడిలో పెట్ట లాంటి చర్యలు లోకేష్‌లో పుష్కలంగా కనిపిస్తున్నాయి. పార్టీ సీనియర్ల గౌరవించడం లాంగి చర్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎవరితో ఏ విధంగా వ్యవహరించాలో తెలుసుకున్న లోకేష్ పార్టీకీ చేటు చేస వారి విషయంలో నిర్మోహమాటంగా వ్వవహరిస్తారు. ఇది ఆయనుకు కొందరు ప్లస్ అంటుంటే మిరి కొందరు ఆచి తూచి వ్యవహరించాలని కోరుతున్నారు. ఈవిషయంలో తండ్రి చంద్రబాబు కంటే లోకేష్ ఫాస్టుగా ఉంటాడనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

**2029 సార్వత్రిక ఎన్నికలే లక్ష్యం:**

2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టిడిపి అధినాయకత్వం లోకేష్ వర్కింగ్ అధ్యక్షులు ఇవ్వడం అంటే పార్టీలో లోకేస్‌కు మరింత బాధ్యతలను పెంచినట్లుగా కనిపిస్తోంది. భవిష్యత్తు నేతగా ఎస్టాబ్లిష్ అవుతోన్న తరుణంలో పార్టీలో మరింతగా చొచ్చుకు పోవడానికి ఈ పదవి ఉపయోగ పడుతోందన్న భావన వ్యక్తమవుతోంది. పార్టీ అధినేత చంద్రబాబు లోకేస్‌కు వర్కింగ్ అధ్యక్షునిగా నియమించడంతోపాటుగా లోకేష్ టీంనును కూడా సిద్ధం చేసినట్లు కనిపిస్తోంది. పార్టీలో 30 శాతం కిత్త రక్తం కావాలన్న భావనతో ఉన్న లోకేస్ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తన టీంను తానే సిద్ధం చేసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు కూడా పెరగనున్న నేపథ్యంలో సాట్ల విషయంతో కూడా లోకేష్ కూర్చుని ఇచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనా లోకేష్ ఇచ్చిన ఈ బాద్యత తెలుగదేశం పార్టీ తన స్టాటజి మార్చుకుంటుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.



## గ్రామాల బాటలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పల్నాడు, ఏప్రిల్ 16, (మనసులో మాట):** నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ నిర్వహిస్తున్నారు. బెల్లంకొండ మండలంలోని న్యూ చిట్యాల గ్రామం లో 63 వ రోజు ప్రజల వద్దకు వంద రోజులు 100 గ్రామాల కార్యక్రమాన్ని టిడిపి పార్టీ ఆఫీసు వద్ద నిర్వహించారు. ప్రజా సమస్యలను స్వయంగా విని వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలు ఏదైనా సమస్యలు నిమిత్తం మండల కేంద్రాలకు జిల్లా కేంద్రాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా ఉండటానికే నేను స్వయంగా అధికారులతో కలిసి వచ్చి మీ సమస్యలను పరిష్కారం చేసేందుకు, పరిష్కారం కాని సమస్యలు ఉంటే ఒక టైం బాండ్ పెట్టుకొని ఆ టైం ప్రకారం చేసే విధంగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరమైన ఎటువంటి సమస్యలు ఉన్నా అధికారులతో పరిష్కారం చేయించడానికి నేను సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటరామిరెడ్డి,నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హనుమంతరావు నాయక్,క్రోసూరు ఏఎంసి డైరెక్టర్ నాగమణి బాయి, నియోజకవర్గ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ, గ్లూకోజ్‌తోనే

## ఎండకు చెక్!



**పల్నాడు , ఏప్రిల్ 16, (మనసులో మాట):** వేసవి తాపం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని క్రోసూరు పీహెచ్‌సీ వైద్యాధికారి రవి కుమార్ సూచించారు. ఎండ దెబ్బ నుంచి రక్షణకు గ్లూకోజ్, మజ్జిగ, మంచినీరు అధికంగా తీసుకోవాలని కోరారు. ఉదయం 11 గంటల తర్వాత అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, ఒకవేళ వెళ్లాల్సి వస్తే ఎండ తీవ్రతను తగ్గించే తెల్లని వస్త్రాలను ధరించాలని తెలిపారు. చిన్నారులు వృద్ధులు బయట సంచరించరాదన్నారు. ముఖానికి రుమాల్ కట్టుకోవాలన్నారు. గంటకొకసారి మంచినీళ్లు అధికంగా సేవించాలన్నారు. అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయని వాటిని కలుపుకొని సేవించాలన్నారు. ప్రజల ఆరోగ్యం కోసమే వైద్య సేవలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాల న్నా రు.

# మాదకద్రవ్యాల వినియోగం - మానవ మనుగడకు హానికరం

### - మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు సేఫ్టీ, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం





**పల్నాడు, ఏప్రిల్ 16, (మనసులో మాట):**మాదకద్రవ్యాల వినియోగం - మానవ మను గడకు హానికరమని పల్నాడు జిల్లా పోలీసులు తెలిపారు.

పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు పోలీసు శాఖ తరఫున నరసరావు పేట లోని కళాశాల లలో ఈరోజు మాదక ద్రవ్యాల నిర్మూలన,రోడ్ సేఫ్టీ,సైబర్ క్రైమ్స్,మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మాట్లాడుతూ పల్నాడు జిల్లా పోలీస్ విభాగం తరఫున, విద్యాసంస్థల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడటమే లక్ష్యంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

మాదక ద్రవ్యాల వినియోగం - మానవ మనుగడకు హానికరమని, మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబాలకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని అందువలన ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని సూచించారు. కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన నడవడిక తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నట్లు తెలిపారు. వీరిలో 15 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా ఉంటున్నారని వారు గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర ప్రవృత్తి వైపు మళ్ళీ నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పోలీసు అధికారులు తెలిపారు.మీ పరిసరాలలో గంజాయి మాదకద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన లేదా విక్రయించిన సదర సమాచారాన్ని దగ్గరలోని పోలీసు వారికి కానీ 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని తెలియజేయాలని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్, చిహ్నాల అర్థం చెప్పడం జరిగింది.మైనర్లు ఎట్టి పరిస్థితులలో డ్రైవింగ్ చేయరాదని పిల్లలపై ఉన్న మమకారంతో ఎవరు వాహనాలను ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు. డిజిటల్ అరెస్ట్, జాబ్ ఫ్రాడ్స్,కేవైసీ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, బ్యాంకు ఖాతాల ఓటీపీలు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని, తెలియని లింకులపై క్లిక్ చేయరాదని తెలియజేశారు.

ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 193 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు.

సైబర్ క్రైమ్ పోర్టల్ లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వెంటనే వివరాలను తెలియజేయాలని చెప్పారు.

**గౌరవమే మన సంస్కృతి - వేధింపులు కాదు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బాలికల, మహిళల భద్రత కొరకు శక్తి యాప్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఈ యాప్ మహిళల మరియు బాలికల భద్రత కొరకు ప్రత్యేకంగా రూపొందించినట్లు, అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ యొక్క వినియోగం గురించి తెలియజేశారు.శక్తి యాప్ ఉపయోగాల గురించి బాలికలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం కొరకు శక్తి బృందాలు స్కూలు మరియు కాలేజీలలో కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.అనంతరం ఉపాధ్యాయులతో, విద్యార్థులతో పోలీసు అధికారులు డ్రగ్స్ వద్దు బ్రోలి ప్లకార్డులను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమం నరసరావుపేట 1 షవ పట్టణ,2వ పట్టణ పోలీసు అధికారులు సంయుక్తంగా పి ఎన్ సి & కె.ఆర్ డిగ్రీ కాలేజ్ నందు, నరసరావుపేట రూరల్ పోలీసు అధికారులు ఆక్స్ఫర్డ్ విట్ జూనియర్ కాలేజ్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కె.అరుణ, పి.వంశీకృష్ణ , ఎస్.సౌందర్ రాజన్ , బి.ఆర్ యాష్ణా,కాలేజ్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి ని తనిఖీ చేసిన క్యూఏఎస్ కేంద్ర బృందం




**పల్నాడు, ఏప్రిల్ 16, (మనసులో మాట):** పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ క్వాలిటీ, అసురన్సు సిస్టం ఎన్ క్యూ ఏ ఎస్ కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ గిను జి తామస్, సుజాత పీటర్ సందర్శించారు. వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న దస్త్రాలు, వైద్య కేంద్రానికి వచ్చే రోగులకు అందుతున్న సేవలు నాణ్యత ప్రమాణాలు మందుల నిల్వ రికార్డుల నిర్వహణ శాస్త్ర చికిత్సలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, గర్భిణీల నమోదు వారికి అందిస్తున్న చికిత్స ఓపీ సేవలు ఐసిడిఎస్, గ్రామపంచాయతీ అవగాహన కార్యక్రమాల నిర్వహణ అత్యవసర సేవలు తీరును ఆరా తీశారు. . ఆస్పత్రిలో పారిశుద్ధ్యం, ఐజెనిక్, వేస్ట్ మేనేజ్మెంట్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, సపోర్ట్ సర్వీసు, ఐజిన్ ప్రమోషన్, ఆస్పత్రి పరిసరాలు, ఈకో ఫ్రెండ్లీ వంటి విభాగాల నిర్వహణ అంశాలను నమోదు చేసుకున్నారు. రికార్డుల నమోదు, వైద్య సేవల్లో నాణ్యత ప్రమాణాల తీరుపై ఆరా తీశారు.

## బిఎస్ఎన్ఎల్ ఫ్రీడం ప్లాన్ ను సద్వినియోగం చేసుకోండి

**దాచేపల్లి, ఏప్రిల్ 16, ( మనసులో మాట)..** కొత్త కస్టమర్ల కోసం ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగం లిమిటెడ్ అద్భుతమైన ఫ్రీడమ్ ప్లాన్ అందుబాటులోకి తీసుకు వచ్చిందని బిఎస్ఎన్ఎల్ గురజాల జూనియర్ టెలికాం అధికారి ఎన్ వీరేంద్రనాథ్ తెలిపారు. ప్లాన్ ద్వారా కేవలం ఒక్క రూపాయి చెల్లింపుతో వినియోగదారులు 30 రోజుల పాటు అపరిమిత సేవలను పొందవచ్చు అన్నారు. దేశంలోని ఏ నెట్వర్క్ అయినా అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకి 2 జీబి డేటా చొప్పున వస్తుందన్నారు. అదేవిధంగా రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్ లు లభిస్తాయి అన్నారు. ఇతర నెట్వర్క్ నుండి బిఎస్ఎన్ఎల్ మారేవారికి కూడా ఈ బెనిఫిట్స్ లభిస్తాయని ఆయన తెలియజేశారు. ఈ ఆఫర్ ఈనెల 30వ తేదీ వరకు ఉంటుందని జే టి ఓ తెలియజేశారు. బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ పై ఆసక్తి ఉన్నవారు తమ సమీపంలోని బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ కు వెళ్లాలని లేదా అధికృత రిటైలర్ను సంప్రదించాలని జె టి ఓ వీరేంద్రనాథ్ తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు పొందాలనుకునే వారికి బిఎస్ఎన్ఎల్ ఇస్తున్న మంచి అవకాశం అని జే టి ఓ తెలియజేశారు.